అవితర్క్యమవిజ్ఞేయం హరింనారాయణంప్రభుం। యంవై విశ్వస్యకర్తారం జగతస్స్థాణుంపతిమ్.

## సమ్యగాచారమే ధర్మాకారము : ఉత్తమాచార ప్రకారము

ధర్మప్రచార ప్రసూనాలు 38

**మూలం:** "ఆంధ్ర మహాభారతము", 6వ భాగము, శాంతి పర్వము, పంచమాశ్వాసము
**కవి:** తిక్కన సోమయాజి **ప్రచురణ:** వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 292, ఎస్ప్లనేడ్, మదరాసు-1, 1969.
**కథావిధానము:** ధర్మరాజునకు భీష్ముడు చెప్పిన విధముగ, వైశంపాయనుడు జనమేజయునకు తెల్పినది. **గమనిక:** ప్రతి పుటలో పైన, క్రింద ఉదహరింపబడిన శ్లోకములు, శ్రీమన్మహాభారత శాంతిపర్వాంతర్గత "భీష్మస్తవరాజము" నందలివి.

1. **యుధిష్ఠిర భీష్మ సంవాదము:** శ్రీకృష్ణుని ఆదేశంపై భీష్ముడు ధర్మజునకు సమస్త ధర్మములు తెలుపుచుండ, ఒకనాడు పాండవాగ్రజుడు, "సమ్యగాచారంబు ధర్మాకారంబని నిర్దేశించితివి. ఉత్తమాచార ప్రకారం బెఱింగింపవే!" యనె. దానికి భీష్ముడు, "వేదముల వివిధగతుల ఆచారముల తెల్వ. మహాత్ములాచరించు సకలహితమగు ఆచారమును పాటించదగు. ఇతిహాస రూపమున గల జాజలి- తులాధారుల సంవాదము నీ సంశయము తీర్చు. దానిని విను" మని మొదలిడె.

2. **జాజలి- తులాధారుల సంవాదము:** 2.1. **జాజలి తపోనిష్ఠ:** తొల్లి జాజలి యను ముని చలనము లేక తపోనిష్ఠ నాసీనుడై యుండ, ఆయన శిరమున పిచ్చుకలు గూడుకట్టి, గ్రుడ్లు పెట్టి, వాటిని పొదుగ, అవి పిల్లలై అటు నిటు నెగురుచు, అట నివసింప సాగె. దయాళువైన జాజలి వాటిని తరిమివేయక యూరకుండె. తన నియతికి జాజలి తానే మెచ్చుకొని, "ఈ ధర్మనిష్ఠ ఎందైన కలదా!" అనుకొనె.

2.2. **ఆకాశవాణి పలుకులు:** ఇంతలో ఆకాశవాణి, "ధర్మపరుడైన తులాధారుడు ఇటుల మాట్లాడడు. నీ విటు లననేల?" అని అద్భుతముగ పలికె. అందుకు వెఱగుపడిన జాజలి, ఆ తులాధారుని చూడవలయు నని తలంచి నంతలో తిరిగి ఆకాశవాణి, "అతడు వారణాశి పురమున నున్నాడు" అని తెలిపె.

2.3. **జాజలి- తులాధారుల సంవాదము:** 2.3.1. **ఉభయుల కుశల ప్రశ్నలు:-** మత్సరభరితుడగు జాజలి కాశికి పోయి, జన సంబాహుళ్య వాణిజ్యంబున ప్రవర్తిల్లు తులాధారుని గాంచె. సముచిత సత్కార మాచరించిన పిదప, తులాధారుడు జాజలిని గని, "మునిశ్రేష్ఠా! మీ శిరమున గూడు పెట్టిన పిచ్చుకలు, వాటిపిల్లలు సుఖలీల వర్తిలుచుండ

<u>కథావిధానము</u>: ధర్మరాజునకు భీష్ముడు చెప్పిన విధముగ, వైశంపాయనుడు జనమేజయునకు తెల్పినది. <u>గమనిక</u>: ప్రతిపుటలో పైన, క్రింద ఉదహరింపబడిన శ్లోకములు, శ్రీమన్మహాభారత శాంతిపర్వాంతర్గత "భీష్మస్తవరాజము" నందలివి.

1. <u>యుధిష్ఠిర భీష్మ సంవాదము</u>: శ్రీకృష్ణుని ఆదేశంపై భీష్ముడు ధర్మజునకు సమస్త ధర్మములు తెలుపుచుండ, ఒకనాడు పాండవాగ్రజుడు, "సమ్యగాచారంబు ధర్మాకారంబని నిర్దేశించితివి. ఉత్తమాచార ప్రకారం బెఱింగింపవే!" యనె. దానికి భీష్ముడు, "వేదముల వివిధగతుల ఆచారముల తెల్పు. మహాత్ములాచరించు సకల హితముగు ఆచారమును పాటించదగు. ఇతిహాస రూపమున గల జాజలి - తులాధారుల సంవాదము నీ సంశయము తీర్చు. దానిని విను"మని మొదలిడె.

2. <u>జాజలి - తులాధారుల సంవాదము</u>: 2.1. <u>జాజలి తపోనిష్ఠ</u>: తొల్లి జాజలి యను ముని చలనము లేక తపోనిష్ఠ నాసీనుడై యుండ, ఆయన శిరమున పిచ్చుకలు గూడుకట్టి, గ్రుడ్లు పెట్టి, వాటిని పొదుగ, అవి పిల్లలై అటు నిటు నెగురుచు, అట నివసింప సాగె. దయాళువైన జాజలి వాటిని తరిమివేయక యూరకుండె. తన నియతికి జాజలి తానే మెచ్చుకొని, "ఈ ధర్మనిష్ఠ ఎందైన కలదా!" అనుకొనె.

2.2. <u>ఆకాశవాణి పలుకులు</u>: ఇంతలో ఆకాశవాణి, "ధర్మపరుడైన తులాధారుడు ఇటుల మాట్లాడడు. నీ విటు లననేల?" అని అద్భుతముగ పలికె. అందుకు వెరగుపడిన జాజలి, ఆ తులాధారుని చూడవలయునని తలంచినంతలో తిరిగి ఆకాశవాణి, "అతడు వారణాశి పురమున నున్నాడు" అని తెలిపె.

2.3. <u>జాజలి - తులాధారుల సంవాదము</u>: 2.3.1. <u>ఉభయుల కుశల ప్రశ్నలు</u>:- మత్సర భరితుడగు జాజలి కాశికి పోయి, జన సంబాధ్య వాణిజ్యంబున ప్రవర్తిల్లు తులాధారుని గాంచె. సముచిత సత్కార మాచరించిన పిదప, తులాధారుడు జాజలిని గని, "మునిశ్రేష్ఠా! మీ శిరమున గూడు పెట్టిన పిచ్చుకలు, వాటిపిల్లలు సుఖలీల వర్తిలుచుండ చిత్తవికృతికి లోనుగాక, తపమెటుల చేయుచుంటివయ్యా! నీవు సంభావనీయ వర్తనుడవు సుమా!" అనె. ఈ మాటలకు విస్మయమందిన జాజలి, "వణిగ్వృత్తనమున నున్న నీకు, ఏ విధముగు ధర్మాచరణము చే ఇట్టి విశేషము కలిగె" నని ప్రశ్నించె.

---

-పు.2

వదంతి జగతోఽధ్యక్ష మక్షరం పరమం పదమ్। హిరణ్యవర్ణో యో గర్భో దితే దైత్యనిషూదనః.

2.3.2. <u>తులాధారుని ఆచారనియమావళి</u>: సమాధానముగ తులాధారుడు, "క్రయ విక్రయములందు వంచన చూరనీక, అర్థలాభంబునే పొందెద. నిందాభినుతులు, హింస, ఆత్మప్రశంస నాదరికి జేరవు. సర్వభూతములందు దయచూపెద. శరణాగత రక్షణ, సత్యవాక్పరిపాలన, నన్ను వీడవు. భోగ, యశములను కోరను. ఎవరికి మేలు చేసినను, ఇంత చేసితినను బుద్ధి, ఆలోచన నాకు కలుగవు. దేనిపైన వలపూ లేదు, అయిష్టతా లేదు. ఇది నిజము. ఈ లోకమును నేను ఒక చిత్రాకారముగ చూచెద. అందువలన మనసు ఏ కార్యమునందు చిక్కుకొనక, కలువ రేకుపై నీటి బిందువు వలె, బంధరహితముగ నుండి పోవు", నని పలికె.

2.3.3. <u>జాజలి సందేహము</u>: <u>తులాధారుని వివరణ</u>:- ఈ మాటలు వినిన ముని వైశ్యశ్రేష్ఠునితో, "తపములు, యజ్ఞములు – వీటిని నీవు ధర్మములని పలుకవైతివి. వేదశాస్త్రతత్పరులచే ఆర్య సంభావనీయ పదములగు కర్మలలో ఇవి పరిగణింపబడవా కో!" అని తన సందేహమును వెలిబుచ్చె. దానికి తులాధారుడు, "అహంకార యుక్తము, కామసంశ్రితము నగు తపము, ప్రతిఫలము నాశించి యొనర్చు యజ్ఞము, లోభపూరితములగుటచే, వాటిని దేవకోటి మెచ్చదు. అట్టి కర్మ కీడు యొనర్చునే గాని మేలు కాదు. నిత్యతృప్తుడైన సత్యయజ్ఞుని యెడ, దేవతలను తృప్తి చెందెదరు. అమరులు తృప్తి జెందుటచే, అవ్యయానందము సంఘటిల్లు.

2.3.4. <u>జాజలి ప్రశ్న</u>; <u>తులాధారుని సమాధానము</u>:- తిరిగి జాజలి, "అట్లైన నీవు కర్మను వీడకుండుటకు కారణమేమి" అని అడిగె. అందుకు తులాధారుడిట్లనియె: "మునీంద్రా! సంతత ధర్మసఖుడు, అసంగతా నిష్ఠతో నిర్మలమైన మనస్సు గలవాడు కర్మారాముడైనను వానికి నిష్కర్మత్వానంద సిద్ధి కలుగు. కాలుష్యరహితము, నిర్మలము అనజాల ఆత్మతీర్థమెరిగిన పరిశుద్ధునకు నగములన్నియు పుణ్యనగములే, నదులన్నీ పుణ్యనదులే! కర్తవ్యబుద్ధితో చేయు క్రియలు ఉత్తమగతికి కారణమైనట్లుగ, కోరికతో ప్రారంభమైన కర్మలు కావు.

2.3.5. <u>తులాధారుడు తన ప్రవచనములను పరీక్షకు పెట్టుట</u>:- అంతటితో విరమించక, తులాధారుడు, "ఓ జాజలి మునీ! నేనెరిగినదీ, నీకింతవరకు తెలిపినదీ తప్పో ఒప్పో అను అనుమానము బాపుట మంచిది. నీవు తండ్రి వలె పెంచినవీ, నీ శిరంబున గూటిలో నుండి నీతో తిరుగు చెందినవీ యగు ఈ పిచ్చుకలను పిలిచి, కరంబుల ధరించి లాలింపు" మని కోరగ, ముని అటులనే చేసె. ఆ పక్షులను దివిని నిలిచి, జాజలితో నిట్లనియె:

2.3.6. <u>పరీక్షా ఫలితము</u>; <u>ధర్మదేవత ప్రతినిధుల సూక్తులు</u>:- "ఓ మునివరా! మేము ధర్మదేవత భటసంఘములోని వారము. నిన్ను గూర్చి తెలిసికొనుటకై ఆయన పంపగా వచ్చితిమి.
[illegible]

ఒకచిత్రాకారముగ జూచెద. అందువలన మనసు ఏకార్యమునందు చిక్కుకొనక, కలువ రేకుపై నీటి బిందువు వలె, బంధరహితముగ నుండి పోవు", నని పలికె.

2.3.3. <u>జాజలి సందేహము</u>: <u>తులాధారుని వివరణ</u>:- ఈ మాటలు విని ముని వైశ్యశ్రేష్ఠునితో "తపములు, యజ్ఞములు – వీటిని నీవు ధర్మములని పలుకవైతివి. వేదశాస్త్రతత్వరులచే ఆర్య సంభావనీయ పదములగు కర్మలలో ఇవి పరిగణింపబడవా కో!" అని తన సందేహమును వెలిబుచ్చె. దానికి తులాధారుడు, "అహంకారయుక్తము, కామసంశ్రితమునగు తపము, ప్రతిఫలము నాశించి యొనర్చు యజ్ఞము, లోభపూరితమగుటచే, వాటిని దేవకోటి మెచ్చదు. అట్టి కర్మ కీడు యొనర్చునేగాని మేలుకాదు. నిత్యతృప్తుడైన సత్యయజ్ఞుని యెడ, దేవతలను తృప్తిచెందెదరు. అమరులు తృప్తిజెందుటచే, అవ్యయానందము సంఘటిల్లు.

2.3.4. <u>జాజలి ప్రశ్న</u>; <u>తులాధారుని సమాధానము</u>:- తిరిగి జాజలి, "అట్లైన నీవు కర్మను వీడకుండుటకు కారణమేమి" అని అడిగె. అందుకు తులాధారుడిట్లనియె: "మునీంద్రా! సంతతధర్మసఖుడు, అసంగతానిష్ఠతో నిర్మలమైన మనస్సు గలవాడు కర్మారాముడైనన్ను వానికి నిష్కర్మత్వానందసిద్ధి కలుగు. కాలుష్యరహితము, నిర్మలము అనజాలు ఆత్మతీర్థ మెరిగిన పరిశుద్ధునకు నగములన్నియు పుణ్యనగములే, నదులన్నీ పుణ్యనదులే! కర్తవ్యబుద్ధితో చేయు క్రియలు ఉత్తమగతికి కారణమైనట్లుగ, కోరికతో ప్రారంభమైన కర్మలు కావు.

2.3.5. <u>తులాధారుడు తన ప్రవచనములను పరీక్షకు పెట్టుట</u>:- అంతటితో విరమించక, తులాధారుడు, "ఓ జాజలి మునీ! నేనెరిగినదీ, నీకింతవరకు తెలిపినదీ తప్పో ఒప్పో అను అనుమానము బాపుట మంచిది. నీవు తండ్రివలె పెంచినవీ, నీ శిరంబున గూటిలో నుండి నీతో తిరుగుడెంచినవీ యగు ఈ పిచ్చుకలను పిలిచి, కరంబుల ధరించి లాలింపు" మని కోరగ, ముని అటులనే చేసె. ఆ పక్షులను దివిని నిలిచి, జాజలితో నిట్లనియె:

2.3.6. <u>పరీక్షా ఫలితము</u>; <u>ధర్మదేవత ప్రతినిధుల సూక్తులు</u>:- "ఓ మునివరా! మేము ధర్మదేవత భటసంఘములోని వారము. నిన్నుగూర్చి తెలిసికొనుటకై ఆయన పంపగా వచ్చితిమి. మేము చెప్పెడిది వినుము. ఈర్ష్య, కలంకము, కలహము అనునవి మత్సరము గల మనస్సున పుట్టు. వీటి వలన హింస జనించు. కావున సంయమి జనము విమత్సరమైన మేలగు. స్పర్ధ సద్ధర్మనాశని. ధర్మనాశనమున నరుడు వినష్టభావము నొందు. కాన, నిపుణుడగు వాడు

–పు.3

యశ్చరాజా ద్విజాతీనాం తస్మై సోమాత్మనే నమః। మహాతస్తమసః పారే పురుషం హ్యతి తేజసమ్.

నిర్మల శ్రద్ధ గైకొని, సంస్పర్థ విడవలయు. కర్మిష్ఠికి శ్రద్ధ అత్యావశ్యకము. శ్రద్ధ సాత్త్వికునకు జ్ఞాన విస్తరణా శుభాన్ని చేకూర్చు. ప్రబుద్ధులు శ్రద్ధను విడరు. శ్రద్ధతో కూడిన తపస్సు, యజ్ఞ యాగాదులనే అమరులు మెచ్చి, అనుగ్రహించెదరు. శ్రద్ధయే వాక్ప్రవృత్తిని, మనః ప్రవర్తనములను సన్మార్గమున నడుపు. అది జీవాత్మ సుప్రసన్నతయే సుమా!"

2.3.7. జాజలికి తులాధారుడు చెప్పిన బ్రహ్మగీతలు:- అంతట తులాధారుడు జాజలి నుద్దేశించి, "ఓ మునీశ్వరా! బ్రహ్మగీతలను వాక్యములాకర్ణింపు. యాగమునందు శ్రద్ధ గల అశుచిని, శ్రద్ధ లేని శుచిని పుణ్యాగమ సంపద తుల్యులుగ అమరులు నిర్ణయించిరి. బ్రహ్మ, "పావనమగు శ్రద్ధ గలవాడు కౌరవ శ్రేష్ఠుడు, అతని అన్నము భోజ్యతరము" అని అమరులెల్ల వినుచుండ నిర్దేశించె. తన ధనము వడ్డీకిచ్చి, తిండి తినుటకు కూడ వెరచే దాన శీలుడొకడు, ఎవరి ముందు చేయి జాపక లోభియై నిస్సారముగ నుండు వేద విదుడొకడు - వీరిరువురు ఒకే స్థాయికి చెందుదురని దేవతలు చెప్పగ, వీరిలో దానశీలుడు అధికుడని బ్రహ్మ నిర్ణయించె. శ్రద్ధగలవాని యందే దానగుణము ఉండును గనుక, కమలభవుడిట్లు నిర్ణయించె. కావున ఓ జాజలీ! నీవు నిర్మల శ్రద్ధాభిపూతమతివి కమ్ము. కుబుసమును విడు ఉరగము వలె, శ్రద్ధగల మనుజుడు పాపమును విడగలడు. శ్రద్ధ గల మనమున చిత్తమాలిన్యములు నిలువనేరవు.

2.3.8. జాజలి - తులాధారుల సంవాద సమాప్తి:- మునుల నుండి తత్త్వరహస్యము

దురదృష్టవశాత్తు, ఈ కింది సగము ఎప్పుడో ఊడి విడిపోయినది.

అనంతపుర ప్రాంత గుత్తి పట్టణ వాస్తవ్యులగు మా ముత్తాత శ్రీ నీలూరు నరసింగరావు గారి ధర్మపత్ని యగు మా ముత్తవ్వ శ్రీమతి నీలూరు మాణిక్యమ్మ గారు నాకొసంగిన ఉత్తర హరిశ్చంద్రీయము అను గ్రంథములో ఈ కాగితములు ఉంచబడినవి. ఈ గ్రంథకర్త శ్రీ గార్లదిన్నె సుబ్బారావు గారు మా ముత్తవ్వకు వంశపూర్వీకులని ఆమె చెప్పినది.

పరిగి మదన్ మోహన్.